క్లుప్తంగా

విప్లవ పార్టీలు ఐక్యం కావాలి

సిరికొండ: దేశంలో కార్మిక కర్షక రాజ్య స్థాపనకు విప్లవ పార్టీలు ఐక్యం కావాల్సిన అవసరం ఉందని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు పిట్ల రామకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మంలో ఇటీవల నిర్వహించిన పార్టీ జాతీయ మహా సభలను విజయవంతం చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు రమ, దామోదర్, రమేష్, లింబాద్రి, సాయారెడ్డి, రమేష్, కిషోర్, నరేష్, బాబురావు పాల్గొన్నారు.

పన్ను వసూళ్లకు స్పెషల్‌డ్రైవ్



డిచ్‌పల్లి: మండలంలోని బీబీపూర్ తండాలో గురువారం పన్ను వసూళ్ల కోసం జీపీ కార్యదర్శుల ప్రత్యేక టీం స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు. ఈసందర్భంగా వారు ఇంటింటికీ తిరుగుతూ పన్నులను వసూలు చేశారు. మండలంలో ఇప్పటి వరకు 59.13 శాతం పన్ను వసూళ్లు పూర్తి చేసినట్లు ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. సిబ్బంది కిషన్‌రావు, ముల్తాన్‌బీ, జయశ్రీ, స్టీఫెన్, శ్రీవాణి, శ్రావణి, శిల్ప, అనిల్ ఉన్నారు.

ఎంపీ అర్వింద్‌కు వినతి



నిజామాబాద్‌నాగారం: సీజీహెచ్‌ఎస్ వెల్‌నెస్ సెంటర్‌ను నిజామాబాద్‌లో ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు కోరారు. ఈమేరకు వారు నగరంలోని ఎంపీ అర్వింద్ నివాసంలో గురువారం ఆయనకు వినతిపత్రం అందజేశారు. సంబంధిత ప్రక్రియను త్వరగా పూర్తిచేయించి తప్పకుండా ఏర్పాటు చేయిస్తానని ఎంపీ వారికి హామీ ఇచ్చారు. షేక్ హుస్సేన్, ప్రతాప్‌రెడ్డి, నారాయణ, శ్రీనివా సరావు, జ్యోతిరాజ్, మోహన్‌దాస్, రవి ఉన్నారు.

ఎల్‌వోసీల అందజేత



సుభాష్‌నగర్: నగరంలోని అర్బన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం పలువురు బాధితులకు వైద్య చికిత్సల కోసం ఎల్‌వోసీలను ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అందజేశారు. మొత్తం రూ.3లక్షల ఎల్‌వోసీలను మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

అన్ని రంగాల్లో రాణించాలి



నిజామాబాద్‌అర్బన్: విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని ఎస్ఆర్ పాఠశాలల చైర్మన్ వరదరెడ్డి అన్నారు. నగరంలోని ఎస్ఆర్ పాఠశాలలో గురువారం మాస్టర్ చెఫ్ బడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఫెస్టివల్‌లో విద్యార్థులు వివిధ ప్రదర్శనలు నిర్వహించారు. తమ ఇంటి వద్ద తయారుచేసిన వంటకాలను తీసుకవచ్చి ప్రదర్శించారు. సంతోష్‌రెడ్డి, ప్రణీత్‌కుమార్, సరళమేరి ఉన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

నిజామాబాద్‌నాగారం: బీడీ కమీషన్‌దారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర బీడీ కార్మిక సంఘం నాయకులు కోరారు. ఈమేరకు గురువారం వారు నగరంలోని బీడీ మానుఫ్యాక్చర్ అండ్ టొబాకో అసోసియేషన్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. సంఘ ప్రతినిధులు ఇదారి మల్లేశం, చెరుకు కాశయ్య, బొజ్జ సత్యనారాయణ, శ్రీశైలం, శంకరయ్య, దైవాదినం, భూమేష్, మహేష్, ఏకాంబరం, స్వామి, మధు, లక్ష్మణ్, కౌసల్య, లలిత, వజ్రవ్వ తదితరులు ఉన్నారు.

నియామకం



నిజామాబాద్‌నాగారం: హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ జిల్లా మీడియా వింగ్ చైర్మన్‌గా షేక్ అనీఫ్ నియమితులయ్యారు. ఈమేరకు గురువారం హ్యూమన్ రైట్స్ ఫౌండర్ నేషనల్ ప్రెసిడెంట్ గుండారెడ్డి మల్లికార్జునరెడ్డి నియామక ఉత్తర్వులను జారీ చేశారు.



ఖలీల్‌వాడి: బహుజన లెఫ్ట్ ఫ్రంట్(బీఎల్ఎఫ్) నిజామాబాద్ పార్లమెంట్ కమిటీ కన్వీనర్‌గా సబ్బని లత, కో- కన్వీనర్‌గా మైత్రి రాజశేఖర్ నియమితులయ్యారు. ఈమేరకు పార్టీ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ ఒక ప్రకటనలో వెల్లడించారు. అలాగే శ్రీనివాస్, శ్రీమాన్, రాజు, అజయ్, మధు-నిజామాబాద్ అర్బన్, ఆకుల సుజాత-రూరల్, ఎండీ సయ్యద్- రూరల్ తదితరులను నియమించినట్లు తెలిపారు. అలాగే ఆర్మూర్, బాల్కొండ, బోధన్‌లకు సైతం సభ్యులు నియమించారు.






గుండారం జెడ్పీ పాఠశాలలో ఉపాధ్యాయినులను సన్మానిస్తున్న సిబ్బంది.. నగరంలోని నిశిత కళాశాలలో.. న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో..

ఘనంగా మహిళా దినోత్సవం

సాక్షినెట్‌వర్క్, నిజామాబాద్: నిజామాబాద్ రూరల్, అర్బన్ నియోజకవర్గాల్లో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను స్థానిక అధికారులు, నాయకులు ఘనంగా సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. వారికి వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. నగరంలోని నిశిత కామర్స్ అండ్ సైన్స్ కళాశాలలో విద్యార్థినులకు 'రుతుస్రావ పరిశుభ్రత, హెచ్ పీవీ వ్యాక్సినేషన్' అనే అంశంపై మెడికవర్ ఆస్పత్రి గైనకాలజిస్టు డా.సుష్మా నాగసూరి అవగాహన సదస్సు కల్పించారు. సిబ్బందిని సన్మానించారు. సిరికొండలోని సత్యశోధక్ పాఠశాలలో విద్యార్థులు హ్యాపి ఉమెన్స్ డే అనే ఆంగ్ల అక్షరాల ఆకారంలో కూర్చొని శుభాకాంక్షలు తెలిపారు. నగరంలోని పీవోడబ్ల్యూ కార్యాలయంలో సీపీఐ కార్యాలయంలో మహిళలు, నాయకులు కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు.



సిరికొండలో ఉమెన్స్ డే అక్షరాల ఆకారంలో కూర్చున్న విద్యార్థులు



నగరంలో పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో



నగరంలోని మహిళా కళాశాలలో..



సీపీఐ కార్యాలయంలో..

కాంగ్రెస్ పాలన సంక్షేమానికి స్వర్ణయుగం

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

నిజామాబాద్ రూరల్: కాంగ్రెస్ పాలన సంక్షేమానికి స్వర్ణయుగం లాంటిదని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పేర్కొన్నారు. నగరంలో గురువారం నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల పని అయిపోయిందన్నారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీపై నమ్మకం పెరిగిందన్నారు. కిసాన్‌కేత్ జిల్లా అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి, పీసీసీ డేటికేట్ చంద్రశేఖర్ గౌడ్, కంచెట్టి గంగాధర్, అమృతాపూర్ గంగాధర్, వాసు ఉన్నారు.

ధర్పల్లి మండల కేంద్రంలో..

ధర్పల్లి: మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో గురువారం పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే భూపతిరెడ్డి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎంపీ అర్వింద్ జిల్లాలో ఒక్క గ్రామానికి అయినా నిధులు కేటాయించి అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో నాయకులు ముప్ప గంగారెడ్డి, శేఖర్ గౌడ్, గడిల రాములు, భాస్కర్ రెడ్డి, ఆర్మూర్ బాలరాజ్ ఎంపీపీ సారిక హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

అర్వింద్ గెలుపును ఎవరూ ఆపలేరు



సుభాష్‌నగర్: నిజామాబాద్ ఎంపీగా అర్వింద్ ధర్మపురి గెలుపును ఎవరూ ఆపలేరని, అర్వింద్‌ను రెండోసారి గెలిపించేందుకు నియోజకవర్గంలో ప్రతి బీజేపీ కార్యకర్త పని చేస్తారని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ న్యాలం రాజు పేర్కొన్నారు. నగరంలోని బీజేపీ కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపీ అర్వింద్‌పై మీసాల శ్రీనివాస్‌రావు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. అనేక అంతర్గత సర్వేలు చేసి బీజేపీ నాయకత్వం రెండోసారి అర్వింద్‌ను అభ్యర్థిగా ప్రకటించిందని, ఆ నిర్ణయాన్ని వ్యతిరేకించడమంటే, బీజేపీ నాయకత్వాన్ని వ్యతిరేకించడమేనని పేర్కొన్నారు. మీసాల శ్రీనివాస్‌రావుకు ఎంపీ అర్వింద్ రాజకీయ భవిష్యత్ ఇచ్చారని, వెంటనే వ్యవహార శైలి మార్చుకోవాలన్నారు. డివిజన్ ప్రజల సమస్యలపై ఏనాడైనా మాట్లాడావా అని ప్రశ్నించారు. శ్రీనివాస్‌రావు అర్వింద్‌ను ఓడించేందుకు కాంగ్రెస్ తొత్తుగా మారాడని విమర్శించారు. ఎంపీ అర్వింద్‌కు శ్రీనివాస్‌రావు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్‌చేశారు. కార్పొరేటర్లు, నాయకులు ఎర్రం సుధీర్, సుక్క మధు, మెట్టు విజయ్, మల్లేష్ యాదవ్, వెల్డింగ్ నారాయణ, బంటు రాము, రాజశేఖర్‌రెడ్డి, ఇప్పకాయల కిషోర్, దొంతుల రవి, బైకన్ మధు, ఆకుల శ్రీనివాస్, సురేష్, ఆశిష్, తదితరులు పాల్గొన్నారు.

గ్రాండ్ ఫెస్టివల్ చాలెంజ్‌లో నిజామాబాద్‌కు మూడోస్థానం



ఖలీల్‌వాడి: గ్రాండ్ ఫెస్టివల్ చాలెంజ్‌లో నిజామాబాద్ ఆర్టీసీ రీజియన్‌కు మూడో స్థానం దక్కడంతో ఆర్ఎం జానీరెడ్డి, డిప్యూటీ ఆర్ఎం, డిపో మేనేజర్లకు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సన్మానం చేశారు. హైదరాబాద్‌లోని బస్సుభవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీరిని సత్కరించారు. దసరా, దీపావళి, క్రిస్మస్, సంక్రాంతి పండుగల సందర్భంగా ప్రయాణికులకు సరిపడా బస్సులు అందుబాటులో ఉంచడంతో అవార్డుకు ఎంపికయ్యారు.

సంక్షిప్తం

డైరీ ఆవిష్కరణ



సుభాష్‌నగర్: నగరంలోని కలెక్టరేట్‌లో గురువారం మండల పంచాయతీ అధికారుల అసోసియేషన్ డైరీని జిల్లా పంచాయతీ అధికారి చక్రవర్తుల తరుణ్ ఆవిష్కరించారు. సిబ్బంది సిద్ధిరాములు, రామకృష్ణ, ఇక్బాల్, గౌస్‌మొయినుద్దీన్, కృష్ణ, ఆదిత్య, గోవర్ధన్, నరహరి పాల్గొన్నారు.

రూరల్ ఎమ్మెల్యేకు ఆహ్వానం



సిరికొండ: లొంకలో నిర్వహించే మహా శివరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యే భూపతిరెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు గురువారం ఆహ్వానించారు. సభ్యులు భూపతిరాజు, మారుతి, సతీష్, రాజ్‌కుమార్, నవీన్, మహేష్‌రెడ్డి, దిగంబర్, శోభన్ ఉన్నారు.

ప్రజా పాలనకు 335 దరఖాస్తులు

డిచ్‌పల్లి: మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రానికి గురువారం 335 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో ఆకుల రవీందర్ తెలిపారు. ప్రభుత్వ పథకాల కోసం అర్హులైన దరఖాస్తుదారులు రేషన్, ఆధార్, కరెంటు బిల్, గ్యాస్ బుక్ తదితర వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

ఘనంగా జీవన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో గురువారం పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాయకులు అభిలాష్‌రెడ్డి, కృష్ణ, అబ్బు, సాయిభరత్, దీపక్, రాజు, ఆకాష్ తదితరులు కేక్ కట్ చేసి, సంబురాలు నిర్వహించారు.

కస్తూర్బా పాఠశాల తనిఖీ



ఇందల్వాయి: ఇందల్వాయి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని డీఈవో దుర్గాప్రసాద్ గురువారం తనిఖీ చేశారు. పదోతరగతి విద్యార్థులతో ఆయన మాట్లాడి, పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రత్యేక అధికారి వర్ష, టీచర్లు ఉన్నారు.

డిచ్‌పల్లి మండలంలో..

డిచ్‌పల్లి: మండలంలోని సుద్దపల్లి శివారులోని గురుకుల బాలికల పాఠశాలను మండల ఆరోగ్య విస్తీర్ణాధికారి హెచ్‌ఈవో శంకర్ తనిఖీ చేశారు. వంటగదిని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. వంటలో అయోడైజ్డ్ ఉప్పును ఉపయోగించాలన్నారు. ప్రిన్సిపాల్ గోదావరి, ఆరోగ్య కార్యకర్తలు గంగుబాయి, ఇందిర, ఆశా కార్యకర్త నిరోశ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో మాక్ పోలింగ్



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని కంజర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మాక్ పోలింగ్ నిర్వహించారు. అంతకుముందు హెచ్ఎం గోపాల్‌చారి ఎన్నికలు, ఓటు ప్రాధాన్యత, తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

మోడల్‌స్కూల్‌లో వైజ్ఞానిక ప్రదర్శన



జక్రాన్‌పల్లి: మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో సైన్స్ డేను పురస్కరించుకుని వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. తెయూ ప్రొఫెసర్ మహేందర్ సైన్స్‌పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఎంఈవో శ్రీనివాస్, కాంప్లెక్స్ హెచ్ఎం లింగన్న, ప్రిన్సిపాల్ రాజేష్‌రెడ్డి, డిచ్‌పల్లి ప్రిన్సిపాల్ గణేష్ పాల్గొన్నారు.

11న తైబజార్ వేలం

డిచ్‌పల్లి: మండలంలోని నడిపల్లి జీపీ పరిధిలో ప్రతి బుధవారం నిర్వహించే వారాంతపు సంత (తై బజార్)కు సోమవారం (11న) వేలం నిర్వహించనున్నట్లు గ్రామ ప్రత్యేకాధికారి, ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శి నిట్టు కిషన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనేవారు రూ.50 వేలు డిపాజిట్ చేసి, రసీదు పొందాలని సూచించారు.

హైమాస్ట్ లైట్లు ప్రారంభం

ధర్పల్లి: మండల కేంద్రం శివారులోని మద్దూల్ అటవీ ప్రాంతంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద గురువారం హైమాస్ట్ లైట్లను ఆలయ కమిటీ సభ్యులు, బీజేపీ నాయకులు ప్రారంభించారు. కర్క గంగారెడ్డి, లోలం గంగారెడ్డి, మహిపాల్ యాదవ్, వెంకన్న ,ప్రశాంత్, నరేష్, జగదీష్ ఉన్నారు.

బకాయి వేతనాలను చెల్లించాలి



నిజామాబాద్‌నాగారం: ఎన్‌హెచ్‌ఎం, ఎంఎల్‌హెచ్‌పీ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వైద్య సిబ్బందికి బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం వారు నగరంలోని డీఎంహెచ్‌వో సుదర్శనంకు వినతిపత్రం అందజేశారు. జాతీయ ఆరోగ్య మిషన్‌లో పనిచేస్తున్న సిబ్బందికి సమాన పనికి, సమాన వేతనం అందించాలన్నారు. యూనియన్ ప్రతినిధులు షాదుల్లా, సభ్యులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల మూడు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని గురువారం కలెక్టరేట్ ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఏవోకు వినతిపత్రం అందజేశారు. ఏఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమయ్య, నర్సింగరావు, భాగ్యమ్మ, మంజుల, సరిత, మహేష్, కళావతి పాల్గొన్నారు.

హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలి



నిజామాబాద్ రూరల్: సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో మూడురోజులపాటు కొనసాగిన స్థాయీ సంఘ సమావేశాలు ముగిశాయి. చివరి రోజైన గురువారం నిర్వహించిన సమావేశంలో జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ.. వసతి గృహాల ఆవరణలో పరిశుభ్రత పాటించాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా విద్యార్థులకు ఇబ్బందులు కలిగితే సంబంధిత అధికారులు బాధ్యులవుతారని స్పష్టం చేశారు. మెడికల్‌క్యాంపులు ఏర్పాటు చేస్తూ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవాలని, ఇందుకోసం ఎంపీపీలు, జెడ్పీటీసీలు సహకరించాలన్నారు. నిజామాబాద్ - నిర్మల్ హైవే విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. సమావేశంలో జెడ్పీ సీఈవో బి ఉష, జెడ్పీటీసీలు అంబర్ సింగ్, విజయభాస్కర్‌రెడ్డి, మెట్టు సంతోష్, జిల్లా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు, పంచాయతీ రాజ్ శాఖ అధికారి ప్రభాకర్, ఈఈలు బావన్న, శంకర్, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారి రాకేశ్, రోడ్లు, భవనాల శాఖ, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

శైవక్షేత్రాలకు శివరాత్రి శోభ



మల్లారం శివారులోని శివాలయం



డిచ్‌పల్లిలోని కాశీ విశ్వనాథ ఆలయం

నిజామాబాద్ రూరల్/డిచ్‌పల్లి/సిరికొండ: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని శైవ క్షేత్రాలు మహాశివరాత్రి శోభను సంతరించుకున్నాయి. నేడు మహాశివరాత్రి సందర్భంగా ఆయా నియోజకవర్గాల్లోని శివాలయాల్లో ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రూరల్ మండలం మల్లారం గ్రామశివారులోని లింగేశ్వర గుట్ట ఆశ్రమంలోని శివాలయం ప్రాంగణాన్ని దీపాలతో అలంకరణ చేశారు. ఆశ్రమ వ్యవస్థాపకులు పిట్లకృష్ణ మహారాజ్ ఆధ్వర్యంలో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. డిచ్‌పల్లిలోని కాశీ విశ్వనాథ ఆలయం, బర్ధిపూర్‌లోని హరిహర క్షేత్రం, ధర్మారం(బి)లోని శివాలయంలో నేడు ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించనున్నారు. సిరికొండ మండలంలోని కొండూర్, పెద్దవాల్గోట్, చీమన్‌పల్లి, చిన్నవాల్గోట్, రావుట్ల, పాకాల గ్రామాల్లో గల శివాలయాలను అందంగా తీర్చిదిద్దారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాల వద్ద రెండు రోజుల పాటు జాతర కొనసాగుతుంది. శివరాత్రి మరుసటి రోజు అన్నదానాలు నిర్వహించనున్నారు.

ఎన్‌సీఎస్ఎఫ్‌కు పూర్వవైభవం తీసుకురావాలి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

సుభాష్‌నగర్: నగర శివారులోని సారంగాపూర్‌లో గల ఎన్‌సీఎస్ఎఫ్‌ను తెరిపించి కార్మికులు, రైతులు, ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలని, చక్కెర ఫ్యాక్టరీకి పూర్వ వైభవం తీసుకురావాలని చెరుకు ఉత్పత్తిదారుల సంఘం నాయకులు, రైతులు విజ్ఞప్తి చేశారు. ఎన్‌సీఎస్ఎఫ్‌పై పూర్తి సమాచారాన్ని అందించాలని చెరుకు ఫ్యాక్టరీల పునరుద్ధరణ కమిటీ చైర్మన్ మంత్రి శ్రీధర్‌బాబు కలెక్టర్‌ను ఆదేశించిన నేపథ్యంలో గురువారం ఆయన తన చాంబర్‌లో చెరుకు ఉత్పత్తిదారుల సంఘం, రైతులతో చర్చించారు. అనంతరం ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా నాయకులు, రైతులు మాట్లాడుతూ ఎన్‌సీఎస్ఎఫ్‌ను తెరిపించి ప్రభుత్వమే నడపాలని కొన్నేళ్లుగా ఉద్యమాలు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో సహకార రంగంలో కొనసాగిన ఏకైక చక్కెర ఫ్యాక్టరీ అని, 1964లో ప్రారంభమై లాభాలతో నడిచిందని, వేల మంది రైతులు, కార్మికులకు ఉపాధి ఇచ్చిందని పేర్కొన్నారు. ఆరుతడి పంట చెరుకును పండించేందుకు నేటికీ రైతులు ముందుకు వస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. 2008లో మూత పడడానికి ఆనాటి పాలకులే కారణమన్నారు. ఫ్యాక్టరీ నడిచిన రోజుల్లో రైతులు సంతోషంగా ఉండేవారని గుర్తుచేశారు. కావున ఫ్యాక్టరీని తెరిపించి పూర్వవైభవం తీసుకురావాలని కోరారు. అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వానికి నివేదిస్తానని హామీనిచ్చారని తెలిపారు. సమావేశంలో రైతు ప్రతినిధులు, చెరుకు రైతుల ఉత్పత్తిదారుల సంఘం కన్వీనర్ ఆకుల పాపయ్య, లక్ష్మారెడ్డి, బొడ్డు గంగారెడ్డి, వేల్పూర్ భూమయ్య, మచ్చర్ల నాగయ్య, పృథ్వీరాజ్, రెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలుపర్చాలి



నిజామాబాద్‌నాగారం: రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా ఇవ్వాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం వారు నగరంలోని కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల వద్ద నుంచి ఫీజులు తీసుకోకుండా వారు దరఖాస్తు చేసుకున్న ప్లాట్లను ఉచితంగా క్రమబద్ధీకరించాలన్నారు. ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు పెట్టుకున్న 25లక్షల మంది ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, వారిపై పడే సుమారు రూ.20 వేల కోట్ల భారాన్ని తప్పించేలా నిర్ణయం తీసుకోవాలన్నారు. రైతులు నీళ్ల లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే వారి సమస్యను పరిష్కరించేదిశగా కృషి చేయాలన్నారు. సిర్పరాజు, సత్యప్రకాష్, ప్యాట సంతోష్, సదానంద్, చింతకాయల రాజు, కరిపే రాజు, అగ్గు సంతోష్, మెతుకు శివకుమార్, శంకర్, మధు, నరేష్, అబ్దుల్ బారీపాల్గొన్నారు.

కోళ్లఫారాల పరిశీలన

మోపాల్: మండలంలోని మంచిప్ప, బాడ్సి గ్రామాల్లో గల కోళ్లఫారాలను మండల పశువైద్యాధికారి ప్రమోద్ గురువారం పరిశీలించారు. కోళ్ల మృత్యువాత పడుతున్నాయని సమాచారం రావడంతో పరిశీలించినట్లు ఆయన తెలిపారు. ఓ కంపెనీకి చెందిన కోళ్లు వీవీఎన్‌డీ వైరస్‌తో మృత్యువాత పడుతున్నాయని చెప్పారు. చనిపోయిన కోళ్లను దూర ప్రాంతాల్లో గోతులు తీసి పూడ్చేయాలని సూచించారు. కోళ్లఫారాల్లో శానిటేషన్ చేపట్టాలని, పాత్రలు, పరికరాలను శుభ్రం చేసుకోవాలన్నారు. 20రోజుల కోడి పిల్లలు సుమారు 10వేల వరకు మృత్యువాత పడినట్లు యజమానులు పేర్కొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	65,200	వెండి (కిలో)	75,900
22 క్యారెట్స్	60,125		

- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సుడ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	16	గాజరుగడ్డ	45	60
బెండకాయ	50	70	పచ్చిమిర్చి	40	70
బీరకాయ	40	60	దోసకాయ	25	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	30	60	గోబిగడ్డ	30	50
కాకరకాయ	50	70	గోబిపువ్వు	50	70
వంకాయ	40	60	బీట్‌రూట్	20	40
పాలకూర	20	40	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	50	70
పుదీనా	35	60	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	50	80			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	భీమా (తెలుగు) - 10.50, 1.40, 4.30, 7.30, 10.30
స్క్రీన్-2	ప్రేమలు (తెలుగు) - 1.30, 7.30 రికార్డ్‌బ్రేక్ (తెలుగు) - 4.30
స్క్రీన్-3	గామి (తెలుగు) - 10.30, 1.30, 4.30, 7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	శైతాన్ (తెలుగు) - 10.20, 1.20, 4.20, 7.20, 10.20
స్క్రీన్-2	గామి (ఇంగ్లీష్) - 10.00, 1.10, 7.35, 10.45 ప్రేమలు (తెలుగు) - 4.20
స్క్రీన్-3	భీమా (తెలుగు) - 12.20, 6.55 డ్యూన్-2 (ఇంగ్లీష్) - 3.25 ఆపరేషన్ వాలెంటైన్(తెలుగు) - 10.00
స్క్రీన్-4	బాబు (తెలుగు) - 1.30 రికార్డ్ బ్రేక్ (తెలుగు) - 4.15 ప్రేమలు (తెలుగు) - 10.15
దేవి	ప్రేమలు (తెలుగు)
నటరాజ్	శైతాన్ (హిందీ)
లలితామహల్	భీమా (తెలుగు)
విజయ్	గామి (తెలుగు)